# Condolence Meeting on the demise of

# Former Chief Minister of Tamil Nadu  M.Karunanidhi

**తేది: 08.08.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి గారికి రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు కరుణానిధి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుల వారు మాట్లాడుతూ.... దివంగత నేత కరుణానిధి గారు గొప్ప కవి, మానవతావాది, రాజకీయ నాయకులుగా పేరుప్రఖ్యాతలు పొందడమే కాక ద్రావిడ భాషల పరిరక్షణకు కృషి చేసిన ప్రాంతీయ భాషాభిమాని అని కొనియాడారు. రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, ఆచార్య ఎన్.కెనకరత్నం, ఆచార్య పెంచులయ్య, డా.అంబేద్కర్, డా.వివేకానందగోపాల్ తదితరులు కరుణానిధి గారు కవిగా, ప్రాంతీయ భాషాభిమానిగా, రాజకీయ నాయకుడిగా సాధించిన విజయాలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





